



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 300

పేజీలు : 8 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 9 ఏప్రిల్ 2024













# ట్విట్టర్ లో చిరంజీవి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** అందరు అధికారంలోకి వచ్చిన తరువాత సాయం చేస్తాం అంటారు.అధికారం లేకపోయినా, తన సంపాదన ని రైతు కూలీల కోసం పవన్ కళ్యాణ్ వినియోగించటం నాకు సంతోషాన్ని కలిగించిన విషయం.తన స్వార్జితం సమాజం కోసం ఖర్చు పెట్టే మనసున్న తమ్ముడు పవన్ కళ్యాణ్ లక్ష్యానికి కొంతైనా ఉపయోగపడుతుందని నేను సైతం జనసేన కి విరాళాన్ని అందించాను.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..


**హైదరాబాద్,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.





















# అక్షర యోధుడు రవికుమార్ కు ఉగాది పురస్కారం

## అతిరధమహారదులు చేతులు మీదుగా










అక్షర యోధుడు, కలంకౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ జర్నలిజం లో సేవల్ని గుర్తించి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉగాది ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారం అంద జేసింది. ఆదివారం విజయవాడ మొగల్ రాజపురం అమ్మ కల్యాణ మండపం లో మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ, గౌరవాధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముఖరావు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు,మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు, మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి ప్రకాశరావు,మహాసభ ఉపాధ్యక్షులు కంచర్ల ముత్యప్రసాద్, మహాసభ కార్యదర్శి వెంట్ర ప్రగఢ వీరాంజనీయులు, విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు చేతులు మీదుగా ఉగాది పురస్కారం రవికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొని పత్రిక నిర్వహణ విషయం లో రాజీ పడకుండా, సంచలనాలు కోసం కాకుండా సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రవికుమార్ కు ఉగాది పురస్కారం అందజేయడం సముచితం అన్నారు.ఆర్థికంగా బలవంతుడు కాకపోయినా, రాజకీయ అండ దండలు లేకపోయినామహా సంకల్పం,స్వయం కృషితో పత్రికను సమర్థ వంతంగా నడుపుతూ సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.

**విమర్శకులే ప్రశంసకులైన వేళ..** పత్రిక ప్రారంభంలో ఎన్నో విమర్శలు చేశారు. ఆర్థికంగా స్థోమత లేదు పత్రిక నిర్వహణ చేసే స్థాయి లేదు. ఎన్నో కష్ట నష్టాలుతో కూడిన వ్యవహారం.. ఇలా రకరకాలుగా మాట్లాడారు. అయినా వెనక్కి తగ్గలేదు. కొంత కాలం తర్వాత కష్టమైనా ఇష్టంగా పత్రికను పాఠకులు మేచ్చేలా తీర్చి దిద్ది నాణ్యమైన న్యూస్, హై క్వాలిటీ పేపర్ తో నిత్యం పత్రికను మార్కెట్లోకి పంపిణీ చేస్తూ వినూత్న రీతిలో నడుపుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షల మంది పాఠకుల ఆధరాభిమానాలు లభిస్తున్నాయి. పత్రిక ద్వారా అందిస్తున్న సేవలకు గౌరవించి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గం లోకి తీసుకున్నారు. తన వృత్తిని నమ్ముకుని ధర్మ బద్దంగా నడుస్తున్న తీరు, వివాదరహితుడుగా గుర్తింపు.. అందర్నీ గౌరవిస్తూ, జర్నలిస్ట్ గా చక్కటి నిబద్దత...విజన్ తో అందిస్తున్న సేవల్ని గుర్తించి ఉగాది ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారం అందుకున్నారు. అయినా పొంగి పోలేదు.. ఒకప్పుడు విమర్శలకు కుంగలేదు. నేడు ప్రశంసలు.. అవార్డులకు పొంగలేదు.. ఎప్పుడూ అదే ఆత్మ విశ్వాసం.. అదే చిరునవ్వు..అదే ముక్కుసూటి తనం...నిజాయితీ... క్రమశిక్షణ రవికుమార్ క ఆభరణాలు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఉన్నతా ధికారులు.. రాజకీయ నాయకులు.. ప్రజా ప్రతినిధులు... పారిశ్రామిక వేత్తలు... ఎన్నో సంఘాల ఆశీస్సులు లభించాయంటే రవికుమార్ వ్యక్తిత్వం.. నిజాయితీ లకు నిదర్శనం.

**–చెక్కా వెంకట కేశవరావు,జర్నలిస్ట్**

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా.. ఆశీర్వదించండి

## ● ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు











**విజయవాడ, కలంకౌంటర్ :** తాను మంత్రిగా ఉన్న సమయంలో, నేడు ఆర్యవైశ్యులకు ఏ అన్యాయం చేయలేదు. ఏ సమస్య మీద నా దగ్గర కి వచ్చినా ఆర్యవైశ్యులకు అండగా వున్నా. ఆర్యవైశ్యులకు ఎన్నో విషయాల్లో సి ఎం జగన్ మేలు చేశారు. ఈ ఎన్నికల్లో ఆర్యవైశ్యులు తనను ఆశీర్వదించండి. అంటూ ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం అమ్మ కల్యాణ మండపం లో నిర్వహించారు. ఈ సభలో వెలంపల్లి మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ లో ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా తనకు మద్దతు ఇవ్వాలని, అయితే కొంతమంది తన ఓటమి కోసం ప్రయత్నం చేయడం మహాసభ విధానం కాదని, ఈ విషయం లో మీ వైఖరి ఏమిటని మహాసభ గౌరవాధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు ను ప్రశ్నించారు. ఆర్యవైశ్యుడుగా తాను పోటీలో ఉంటే ఇతరులను ప్రమోట్ చేసేలా వ్యవహరించడం నిబంధనలకు విరుద్దమని అన్నారు. మహాసభ గౌరవాధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు సమాధానం ఇస్తూ మహాసభ పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు గెలుపు కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా గడ్డం సత్యనారాయణ విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా గడ్డం సత్యనారాయణ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా మారం రోజా రమణి, వాసవి సేవాదళ్ విభాగాలు కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సభా నిర్వాహకుడు దర్శి వాసు, మహాసభ రాష్ట్ర నాయకుడు గోంట్ల రామోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలన వైపే అత్యధిక శాతం ప్రజలు మొగ్గు చూపుతున్నారు - పేర్ని కిట్టు









**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఈ ఎన్నికల్లో సైతం జగనన్న పాలన వైపే అత్యధిక శాతం మంది ప్రజలు మొగ్గు చూపనున్నారని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజాదరణ విశేషంగా ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) పేర్కొన్నారు. సోమవారం ఆయన మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధి లోని 6 వ డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. తొలుత ఆయన జడ్పీ సెంటర్, కొబ్బరి తోట, సిద్ధార్థ స్కూల్ పక్క రోడ్డు రవీంద్ర టవర్స్ తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన సంక్షేమం కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత టీడీపీ, వైఎస్సార్సీపీ ప్రభుత్వాలు పాలన సాగించాయన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల పాలనలోని వ్యత్యాసాన్ని ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో ఓటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే వేయాలన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని గుర్తుచేశారు. జగనన్న అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన అందించేలా చర్యలు చేపట్టారన్నారు. వైద్యరంగాన్ని ప్రక్షాళన చేసి ప్రభుత్వాస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచీ రూ.25 లక్షలకు పెంచారని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు ద్వారా గ్రామీణులకు ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలు అందించారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మచిలీపట్నం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు మచిలీపట్నం పోర్టు శరవేగంగా రూపుదిద్దుకుంటుందని అలాగే గిలకలదిండిలో నిర్మించిన ఫిషింగ్ హార్బర్, కరగ్రహారం రోడ్డులోని గవర్నమెంట్ మెడికల్ కళాశాల పూర్తి కాబడిందని వివరించారు. చంద్రబాబునాయుడు ఒక్కడే జగనన్నను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకుని మోసపూరిత వాగ్దానాలతో మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబును నమ్మి మోసపోకుండా రానున్న ఎన్నిక వైఎస్సార్సీపీని ఆశీర్వదించాలని పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రజలను కోరారు. జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కల్పించేందుకు జిల్లా లీగల్ సెల్ ఒక పుస్తకాన్ని పేర్ని కిట్టుకు అందజేశారు. ఎలక్షన్ కోడ్ కు సంబంధించిన చట్టాలు క్రమశిక్షణగా ఏ విధంగా ఉండాలో అప్రమత్తం చేస్తూ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులు కార్యకర్తలకు విస్తృతమైన అవగాహన కలిగించేందుకు ఉపయోగపడే కరదీపిక వంటి ఒక పుస్తకాన్ని జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పల్లపోతు అంకబాబు, ఉపాధ్యక్షులు మట్టా రామదాసులు స్థానిక నాయకులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 6 వ డివిజన్ కార్పొరేటర్ వర్ణం సతీష్, మాజీ డిప్యూటీ మేయర్ లంక సూరిబాబు, 42వ డివిజన్ ఇంచార్జ్ చిటికెన నాగేశ్వరరావు, తాళ్లపాలెం మాజీ సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, వేముల వనబాబు, మేకల సుబ్బన్న, బూరుగ రామారావు, చిన్నా, గాజుల భగవాన్, పల్లి శేఖర్, ఏకశిరి వెంకటేశ్వరరావు, బడే భాను, మరీదు నాగరాజు, వాణి సుబ్రహ్మణ్యం, పడమటి రమేష్, రాసంశెట్టి వాణిశ్రీ, శి%శీ%గంశెట్టి గోపి విశ్వ చంద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఎగ్గోని గాంధీ, కో ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి చలమలశెట్టి రాము, బెజవాడ సుబ్రహ్మణ్యం, బొమ్మసాని ధనబాబు, వినయ్, దేవన బోయిన చరణ్ యాదవ్, మహమ్మద్ తాజుద్దీన్ పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సీఎం జగన్ను కలిసిన బెజవాడ శ్రీదేవి



**పొన్నలూరు,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేము సిద్ధం బస్సు యాత్రలో భాగంగా పొన్నలూరు మండలా నికి విచ్చేసిన సందర్భంగా పొన్నలూరు జడ్పీటిసి బెజవాడ వెంకటేశ్వర్లు సతీమణి బెజవాడ శ్రీదేవి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కొండేపి నియోజక వర్గంలో ఆదిమూలపు సురేష్ ను గెలిపించుకుంటామని, మరలా మీరే ముఖ్యమంత్రి కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో శ్రీదేవి అన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సంక్షేమం -బుర్రా



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, ఆయన సతీమణి బుర్రా లక్ష్మి సోమవారం కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని16వ సచివాలయం, 30వ వార్డు ఎల్ఐసి (ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి )వద్ద నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూవైయస్సార్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు,ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటే ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పాలన కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తాళ్లా యపాలెం శైవ క్షేత్రం శివ స్వామిని హైదరాబాద్ లో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ జనరల్ సెక్రటరీ పసుమర్తి మల్లిఖార్జున రావు సన్మానించిన దృశ్యం

–హైదరాబాద్,కలంకౌంటర్ :

# మజ్జిగ పంపిణీ లో ఆడారి ఆనంద్ కుమార్




**విశాఖపట్నం జిల్లా,కలంకౌంటర్ :** 91 వ వార్డు పరిధిలోని మెయిన్ రోడ్డు గోపాలపట్నం నూకాలమ్మ అమ్మవారి గుడి వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన మజ్జిగ, ప్రసాదం వితరణ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ , జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు , పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణి కుమారి పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గొర్లె అప్పల స్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, బండారు శ్రీనివాసరావు, ఉండ్రాళ్ళ ప్రకాశ్ రావు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరిక

## వైయస్సార్సీపి కుటుంబం లోకి ఆత్మీయ ఆహ్వానం పలికిన బుర్రా మధుసూదన్ యాదవ్

**లింగసముద్రం,కలంకౌంటర్ :** మండలంలోని చీమల పెంట గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మణికొండ బ్రహ్మయ్య చౌదరి తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి సోమవారం కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా సంక్షేమం చేస్తున్న జగనన్న పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని మీకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నామని తెలియజేసారు. బుర్రా మధుసూదన్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబంలోకి మిమ్మల్ని హృదయపూర్వక ఆహ్వానిస్తున్నానని కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని అందరూ నాయకులు కలిసి పనిచేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీగా విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మన నియోజకవర్గానికి మంచి జరుగుతుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా కలిసిన వారిలో లింగసముద్రం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పి తిరుపతిరెడ్డి,ఎంపీపీ పెన్నా కృష్ణయ్య చీమల పెంట



వైఎస్ఆర్సిపి నాయకులు రూబేను ఆమెన్ జకరయ్య మోజెస్ ఏసేబు కృష్ణ తో పాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో మొదలైన త్రాగు నీటి కష్టాలు



**ప్రత్తిపాడు( గుంటూరు జిల్లా),కలంకౌంటర్ :** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రం నందు త్రాగు నీటి కష్టాలు మొదలైనాయి. ప్రత్తిపాడు మేజర్ పంచాయతీ అయినప్పటికీ పూర్తిగా వర్షాధారం పైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం చెరువుల్లో నీరు పూర్తిగా అడుగంటి పోవడంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటిని అందించలేని పరిస్థితి వచ్చింది. ప్రజల అవసరాలతో పాటు పశువులకు కూడా నీరు లేక ఇబ్బంది పడుతున్నాయి. దీంతో ప్రజలు దిక్కు తోచని స్థితి లో ఉన్నారు. గుంటూరు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారు ట్యాంకర్ల ద్వారా నీరు ప్రజలకు అందించే ప్రయత్నం మొదలు పెట్టారు. అయితే ప్రస్తుతం వీటి (ట్యాంకర్) ల ద్వారా ఎక్కువ ట్రిప్పులు తోలాలని ప్రజలు కోరుతున్నారు. ఈరోజు నుండి ప్రభుత్వం నాగార్జున సాగర్ కుడి కెనాల్ నుండి నీటి విడుదల చేయడం మొదలు పెట్టారు. అయితే ప్రత్తిపాడు గ్రామం సాగర్ ఆయుకట్టుకు చివర ఉండడంతో నీరు మాగ్రామం వరకు వస్తాయా అన్న సందేహం ప్రత్తిపాడు ప్రాంత వాసుల్లో వస్తుంది.

# బందరులో దాహం కేకలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో వారానికి రెండుసార్లు త్రాగునీరు ఇవ్వడం చరిత్రలో ఏనాడు లేదని ముందుచూపు కొరవడి పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈదుస్థితి ఏర్పడిందని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు విమర్శించారు ఆ నీటిలో కూడా స్వచ్ఛత లోపించిందని గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని అధికారులు వెంటనే త్రాగునీరుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల దాహార్తి తీర్చాలని నీటి పన్ను వసూలు పై ఉన్న శ్రద్ధ ప్రజల దాహార్తిని తీర్చడంలో చూపలేక పోయిందని విమర్శించారు. వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు కొరకు వాటర్ ట్యాంకర్లను ఏర్పాటుచేసి గ్రామీణ ప్రజలకు తాగు నీరు యుద్ధ ప్రాతికన అందించే ఏర్పాటు అధికారులు చేయాలని గడ్డంరాజు డిమాండ్ చేశారు..





















# మేమంతా సిద్ధం




**పల్నాడు జిల్లా,కలంకౌంటర్ :** బొదనంపాడులో భారీ గజమాలలతో, మేమంతా సిద్ధం అంటు వైసీపీ జెండాలతో సీఎం జగన్ కు స్వాగతం పలికిన స్థానికులు

# ప్రజలు ధర్మం వైపు నిలబడండి - ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల




**కడప జిల్లా మైదుకూరు,కలంకౌంటర్ :** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె తన నియోజకవర్గ పరిధిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తన ఎన్నికల ప్రచారంలో ఆమె తన అన్న, సీఎం జగన్ ను నేరుగా టార్గెట్ చేస్తున్నారు. వైఎస్ వివేకా హత్య ఉదంతాన్ని ప్రధాన అస్త్రంగా వాడుతున్నారు. తాజాగా సోమవారం ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ మరోసారి వైసీపీపై విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, అక్రమాలు పెరిగిపోయాయని అన్నారు. అక్రమాలను ఎదుర్కోవడానికే మీ రాజన్న బిడ్డ కడప ఎంపీగా పోటీ చేస్తోందని చెప్పారు. ధర్మం వైపు నిలబడాలని ఓటర్లను కోరారు. తనను ఆశీర్వదించాలని, గెలిపించాలని ట్వీట్ చేశారు.

**వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదు :** వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బస్సు యాత్రలో భాగంగా వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠంలో ఆమె మాట్లాడారు. వైఎస్ పాలనతో జగన్ పాలనకు పొంతనే లేదన్నారు. భూతద్దం పెట్టి చూసినా ఆ ఆనవాళ్లు కనిపించవని చెప్పారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెప్పిందని.. కాల్ రికార్డులు, గూగుల్ మ్యాప్స్, లావాదేవీలు ఉన్నట్లు పేర్కొందని గుర్తుచేశారు. అన్ని ఆధారాలున్నా అతడిని జగన్ కాపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. మెగా డీఎస్సీ వేస్తామని చెప్పారు. నాలుగున్నరేళ్లు నిద్రపోయి కేవలం 6వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. జగన్‌ది హత్యా రాజకీయాలు చేసే పాలన. సొంత బాబాయిని చంపిన నిందితులను కాపాడుతున్నారు. నిందితుడిగా ఉన్న అవినాష్‌కే మళ్లీ టికెట్ ఇచ్చారు. అతడు చట్టసభల్లోకి వెళ్లకూడదు. అన్యాయాన్ని ఎదిరించేందుకే ఎంపీగా పోటీచేస్తున్నా.. వైఎస్ఆర్ బిడ్డను గెలిపించాలని కోరుతున్నా. ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని షర్మిల అన్నారు.

**వివేకాను చంపి మమ్మల్ని రోడ్ల పాల్జేశారు : వివేకా కుమార్తె సునీత..** ఆడది అంటే నారీ శక్తి అని వివేకా కుమార్తె సునీత అన్నారు. తమను అలాగే పెంచారని చెప్పారు. షర్మిలతో కలిసి బస్సుయాత్రలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. తప్పు అంటే తప్పు అని చెప్పే మనస్తత్వం మాది. వివేకాను ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసు. న్యాయం కోసం పోరాడుతున్నాం. ఆయన్ను చంపి మమ్మల్ని రోడ్ల పాల్జేశారు. షర్మిలను ఎంపీగా చూడాలనేది వివేకా కోరిక. ప్రజలు భారీ మెజారిటీతో ఆమెను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానని సునీత అన్నారు. కడప ఎంపీ స్థానం నుంచి తమ్ముడు వైఎస్ అవినాశ్ రెడ్డిపై పోటీ చేసి అన్న, ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు సవాలు విసురుతున్న వైఎస్ షర్మిల మరోసారి వైసీపీ రాజకీయాలపై ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. అందుకే మీ రాజన్న బిడ్డ కడప ఎంపీగా పోటీ చేస్తోంది. ధర్మం వైపు నిలబడండి..ఆశీర్వదించండి.. గెలిపించండని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఏపీ 'న్యాయ యాత్ర'లో భాగంగా ఆదివారం కమలాపురం నియోజకవర్గంలో పర్యటించానని ఆమె అన్నారు. దారిపొడవునా స్వాగతం పలికి మద్దతు తెలిపిన అశేష ప్రజానీకానికి కృతజ్ఞతలు చెబుతున్నానని ఆమె అన్నారు. దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి మన కడప నగరానికి ఎంతో సేవ చేశారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ ఆయన కల. కడప స్టీల్ పూర్తయితే 25 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. ఆయన వారసుడు అని చెప్పుకునే జగన్ అభివృద్ధి మరిచి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తూ నిందితులకే టికెట్లు ఇస్తున్నారని షర్మిల ధ్వజమెత్తారు. కమలాపురం నియోజకవర్గంలో పర్యటనకు సంబంధించిన ఫొటోలను ఈ సందర్భంగా ఆమె షేర్ చేశారు.

# వెనిగండ్ల రాము సమక్షంలో టీడీపీ లో చేరికలు



**గుడివాడ,కలంకౌంటర్ :** నందివాడ మండలంలో అధికార పార్టీ కంచుకోటలు బీటలు వారాయి, ఎమ్మెల్యే నిరంకుశత్వంతో విరక్తి చెందిన ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి జై కొడుతున్నారని వెనిగండ్ల రాములిఅన్నారు. మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, నందివాడ మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, ముఖ్య నేతలు ఆర్కెపూడి రామశాస్త్రి, యూనిట్ ఇంచార్జ్ ఆగిరిపల్లి సుబ్బారెడ్డి, మల్లిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసిపి నేతలను కండువా కప్పి టిడిపి లోకి ఆహ్వానించిన రాము. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుడివాడలో కొడాలి నాని కంచుకోటలను బద్దలు కొడుతున్న టిడిపి నేత వెనిగండ్ల రాము వైసిపి కంచుకోటగా భావిస్తున్న నందివాడ మండలం జనార్ధనపురంలో నానికి ఎదురు దెబ్బ వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపి పార్టీ కండువా కప్పుకున్న 100 వైసీపీ కుటుంబాలు అన్నమనపూడి వైసీపీ ఎంపీటీసీ తిరుమల శెట్టి ఉషారాణి సుబ్రహ్మణ్యం, వైసీపీ నేత తిరుమల శెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు,కొల్లారెడ్డి అంజిరెడ్డి,కొల్లారెడ్డి శివ నారాయణ స్వామీ,కొల్లారెడ్డి తులసి రెడ్డి కండువకప్పి ఆహ్వానించిన వెనిగండ్ల రాము.

# మండలి వెంకట్రామ్ పర్యటన




**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం, మేళ్ళమర్రులో మండలి వెంకట్రామ్ పర్యటించారు. దోవారి మునీశ్వరరావు భార్య మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. తూము ప్రసాద్ ఇల్లు దగ్ధం కాగా వారిని పరామర్శించారు. రైతులతో మాట్లాడిన మండలి.. మేళ్ళమర్రు గ్రామంలో పొలాల్లో ఉన్న రైతులు, రైతు కూలీలతో వెంకట్రామ్ మాట్లాడారు. రైతుల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వారితో మాట్లాడారు. ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గ (కూటమి అభ్యర్థిగా) టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు మండల వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, జనసేన నేత ఆరజా కిరణ్ కాంత్, పుట్టి ప్రసాద్, వరదా శ్రీనివాసరావు, వీరంకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గల్లా మాధవి ని మర్యాదపూర్వకంగా కలిసిన వాణి వెంకట్



**గుంటూరు, కలంకౌంటర్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవిని లక్ష్మీపురం లోని తెలుగుదేశం మాజీ కార్పొరేటర్ ఏల్చూరి వెంకటేశ్వరరావు కార్యాలయము నందు బిజెపి గుంటూరు పార్లమెంటరీ మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ వాణివెంకట్ త్రిపురమల్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆమెను సన్మానించి వారి మద్దతును తెలిపారు . ఈ సందర్భంగా వాణివెంకట్ మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి మాధవి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతోగెలుస్తుందని ఆమె ఆకాంక్షించారు. మాధవి గెలవడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా ప్రెసిడెంట్ తటవర్తి రాంబాబు, ఎల్ ఎస్ ఆర్ ఆంజనేయులు, మారం రోజా గుంటూరు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# మండలి బుద్ధప్రసాద్ గెలుపుకు కృషి చేస్తా : డా.పి.ఎస్.రావు



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన, టీడీపీ, బీజేపీ ల కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ గెలుపుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు లోగిలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డా.పి.ఎస్.రావు అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మండలి బుద్ధప్రసాద్ పేరు ప్రకటించిన సందర్భంలో సోమవారం బుద్ధప్రసాద్ ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి మండలితోనే సాధ్యమని అన్నారు. ఆయనతో పాటు పలువురు పాల్గొన్నారు

# ఓటర్ల అవగాహనా పోస్టర్లను ఆవిష్కరించిన సిఇఓ మీనా

● 10,670 పోస్టాఫీసుల ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్ర వ్యాప్తంగా నున్న దాదాపు 10,670 పోస్టాఫీసుల ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సోమవారం శ్రీకారం చుట్టారు. పోస్టల్ శాఖ ముద్రించిన పలు రకాల ఓటర్ల అవగాహనా పోస్టర్లను అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, అసిస్టెంట్ పోస్టుమాస్టర్ జనరల్ కందుల సుధీర్ బాబుతో కలసి ఆయన తమ ఛాంబరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం అమల్లో భాగంగా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం పోస్టల్ శాఖతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ ఒప్పందం అమల్లో భాగంగా పలు రకాల పోస్టర్లను పోస్టల్ శాఖ ముద్రించడం జరిగిందన్నారు. ఆయా పోస్టర్ల ద్వారా రాష్ట్రంలోని 57 హెడ్ పోస్టాఫీసులు, 1,512 సబ్ పోస్టాఫీసులు మరియు 9,101 బ్రాంచ్ పోస్టాఫీసుల ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఓటు విలువను మరియు ఎన్నికల ప్రాముఖ్యతను రాష్ట్ర ప్రజలు, ప్రత్యేకించి యువత గుర్తించి రానున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ (మార్కెటింగ్) జి.ప్రసన్న వెంకట సాయి పాల్గొన్నారు.


# రాయగూడెం లో ఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల



**తిరువూరు,కలంకౌంటర్ :** మండలం లోని లక్ష్మీపురం శివారు రాయగూడెం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ సతీమణి, మాజీ జెడ్పి ఛైర్పర్సన్ నల్లగట్ల సుధారాణి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజా సమస్య లు వింటూ ఓట్లు అభ్యర్థించారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ కు ప్రతి ఒక్కరూ చెరొక ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.


# టిడిపిలోకి కొనసాగుతున్న వలసల ప్రవాహం

● ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిన ఎస్సీ,ఎస్టీ కుటుంబాలు

**ఉలవపాడు, కలంకౌంటర్ :** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం ఎస్టీ కుటుంబాలు, ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘం, ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాల వారు వైసీపీని వీడి గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, రాచగల్లు శివకుమార్, దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడాలని సూచించారు.నూతనంగా పార్టీలో చేరిన వారు ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.కరేడు గ్రామ టిడిపి నాయకులు పొట్లూరి శివన్నారాయణ, యాకసిరి శ్రీను ఆధ్వర్యంలో ఈరోజు పలు కుటుంబాల వారు నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన చలంచర్ల ప్రసాద్, చేవూరి బాలయ్య, నాగముక్కల లక్ష్మణ్, చేవూరి శ్రీనివాసులు, ఆదుర్తి శ్రీను, పొట్లూరి శ్రీను, కత్తి ఆంజనేయులు, చలంచర్ల సురేష్, మానికల చెంచయ్య, కత్తి నారాయణ, తలపల ఫిలిప్, పొట్లూరి తిరుమల, పొట్లూరి వెంకటేశ్వర్లు, చలంచర్ల గిరి, యాకసిరి వెంకయ్య, కత్తి సాంబయ్య, తలపల శ్రీను, కొమరగిరి దుర్గాప్రసాద్, తాటి రాజయ్య, యాకసిరి శ్రీను, ఇండ్ల చందు, యాకసిరి మహేష్ తదితరులకు నాగేశ్వరరావు స్వాగతం పలికారు.కార్యక్రమంలో కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, మెట్టా శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంకటరమణ, వెంకట్రావు, శ్రీధర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరికూటిని కలిసిన బుర్రా




**లింగసముద్రం,కలంకౌంటర్ :** మండలం జె సి యస్ కో- ఆర్డినేటర్ వరికూటి కృష్ణారెడ్డి ని వైఎస్ఆర్సిపి కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన స్వగృహంలో కలిసి పార్టీ విజయానికి సమిష్టిగా కలిసి పని చేయడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా మధుసూదన యాదవ్ మాట్లాడుతూ పార్టీ క్రియాశీలక పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ జగనన్న కోసం, జగనన్న పంపిన తన కోసం విజయ్ సాయి రెడ్డి కోసం పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ కలిసిన వారిలో పెంట్రాల సర్పంచి బాబురావు, ఎంపీటీసీ ఎడవల్లి దాసు, ఆర్ఆర్ పాలెం వైస్ ప్రెసిడెంట్ వెంకట్రావు,లింగసముద్రం సర్పంచి పులి రాఘవులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బత్తిన మధు, షేక్ హజరత్, నారపరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పార్టీకి మానుగుంట మహీందర్ రెడ్డి కి ఎలా సహకరించి పని చేసామో అలాగే మీకు కూడా సహకరిస్తామని పార్టీ గెలుపులో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. పార్టీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ లో చేరికలు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బందరు కోటలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పు కున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు వైసిపి పార్టీని ఎందుకు వీడుతు న్నామని వివరిస్తూ.. తండ్రీ కొడుకుల శవ రాజకీయం చివరికి ఏ తీరం చేరుతుందోనని భయం తో వైసిపిని వీడుతున్నామని నాయకులు కార్యకర్తలు చెబుతున్నారు. కరోనాతో మొదలైన ఈ శవ రాజకీయాలు నేడు పించన్ దారులైన వృద్ధుల్ని కూడా తమ రాజకీయానికి వాడుకుంటున్నారని ప్రజలు చీదరించుకుంటున్న కనీసం పట్టించుకోవట్లేదని వైసిపి నాయకులు వాపోతున్నారు. ఇప్పటికైనా పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టు పింఛన్ డ్రామాలు ఆపాలి, ఓట్ల కోసం శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.మాజీ మంత్రిగా చేసిన కొలుసు పార్థసారధి కి కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి యాదవులకు గౌరవం అని నమ్మిన పార్థసారథి పార్టీలో చెరి నూజివీడు నుంచి పోటీ చేస్తున్నారు. బందరు కోటలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి యాదవ సోదరులు. బందరు కోట బచ్చుల దుర్గాప్రసాద్, మాజీ కార్పొరేటర్ బచ్చుల అనిల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో. బచ్చుల సాంబశివ,బోర్ర మల్లికార్జున, బచ్చుల పండు, మోహన మురళీకృష్ణ,శ్యాము,మణికంత, పంచాంగం భార్గవ్, బచ్చుల కిరణ్ కుమార్, కటకం రాముడు,విరబోయిన బాబు యాదవ్,బచ్చుల భీష్మ కుమార్, పాతపాటి మల్లికృష్ణారావు,ఆరేపు శ్రీనివాస్, కట్టా గంగాధర్,పేపేటి మురళి,బచ్చుల గణపతి, బచ్చుల శ్రీను,దేవబోయిన గోపాలకృష్ణ,తిరుమలశెట్టి సుబ్బారావు,బొర్రా నర్సింహారావు, బొడ్డు శ్రీను,బొడ్డు సుబ్బయ్య,బచ్చుల నకులుడు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,బచ్చుల బోస్,మరకని పరబ్రహ్మం,దేవరపల్లి అనిత,అంజి, కొరియర్ శ్రీను,కల్పన, ఆరేపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిశీలనలో కొత్త మాసూ సత్యనారాయణ





**బాపట్ల, కలంకౌంటర్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, కొత్తమాసు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరు పరిశీలనలో ఉందని కొత్తమాసు సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఫోన్ చేసి మీరు బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయమని ఆదేశించటమైనది అని తెలిపారు ఫోన్ చేసిన వారితో నా పేరు మీకు ఎవరిచ్చారు అని మాట్లాడితే బాపట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంటా అంజిబాబు వీరి పేరు పరిశీలించండి అని తెలిపారని ఆర్యవైశ్యుల్లో ప్రమికుడు అని తెలపటం వల్ల మీకు ఫోన్ చేయటం జరిగిందని మీరు పోటీకి సిద్ధంగా ఉండాలని మాట్లాడారని తెలిపారు. కలం కౌంటర్ తెలుగు దినపత్రిక బాపట్ల రిపోర్టర్ ఫోన్ చేసి మాట్లాడితే పై వివరాలన్నీ తెలిపారని, రమేష్ మాట్లాడుతూ మీకు ఫోన్ చేసిన వారి వివరాలు ఏమైనా తెలిపారా మీరు తెలుసుకున్నారా అని అడగగా నాకు తెలియదు అని సమాధానం తెలిపారు అప్పుడు విలేకరి మీకు ఫోన్ చేసినవాళ్లు ఫేక్ కాల్స్ చేసి ఉండవచ్చు కదా ఒకసారి పరిశీలించుకోమని తెలుపగా అయినా అయి ఉండవచ్చు అని మాట్లాడారు.. ఏది ఏమైనా బాపట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొత్త మాసూ సత్యనారాయణ కి టిక్కెట్టు కేటాయించాలని బాపట్ల ఆర్యవైశ్యులు అదరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు...




తిరువూరు సమీపంలోని చెక్ పోస్ట్ లో రూ.10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.

–తిరువూరు,కలంకౌంటర్ :







## ఐ.జి సర్వశ్రేష్ఠ త్రిపాఠి ని కలిసిన ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల,కలంకౌంటర్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల గుంటూరు రేంజ్ ఐ.జి గా బాధ్యతలు స్వీకరించిన సర్వశ్రేష్ఠ త్రిపాఠిని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గుంటూరు రేంజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం ప్రస్తుత బాపట్ల జిల్లా పరిస్థితుల గురించి, రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలు గురించి చర్చించుకున్నారు.

## ఎన్నికల ప్రచారం



**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు పట్టణంలోని 12వ వార్డు పీటీ కొత్తూరు లో ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్న ఎన్డీయే కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు.. వార్డులో మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు.. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వార్డు ప్రజలకు వివరిస్తూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ఏపీలో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి చంద్రబాబును గెలిపించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేస్తున్న-కొలికపూడి

## ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం..



**బాపట్ల,కలంకౌంటర్ :** పట్టణంలో శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానము లో నేడు ఉగాది పండగ సందర్భంగా ఉదయం తొమ్మిది గంటలకు పంచాంగ శ్రవణం తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని దేవస్థానం చైర్మన్ కోల్లపూడి శివరామ ప్రసాద్ తెలియజేశారు, వారు మాట్లాడుతూ సోమేశ్వర స్వామి దేవస్థానం పునఃనిర్మాణం జరుగుతున్నా సందర్భంగా భక్తులు విరివిగా విరాళాలు ఇచ్చి తగు రసీదు పొందవలెనని తెలిపారు ఈ కార్యక్రమంలో సుబ్బారావు గురుస్వామి, తాళ్లూరి రామకృష్ణా, వెదురుపర్తి లక్షణ, తదితరులు పాల్గొన్నారు.

## ఐ జీ ని కలిసిన ఎస్పీ బిందు మాధవ్





**పల్నాడు జిల్లా,కలంకౌంటర్ :** గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి ని మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించిన పల్నాడు జిల్లా నూతన ఎస్పీ జీ . బిందు మాధవ్


## క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు - జిల్లా ఎస్పీ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని కోరుకున్నారు. ఉగాది పచ్చడిలో షడ్రుచులు వలె మన జీవితంలో కష్టసుఖాలు, మంచి చెడులు, లాభనష్టాలు ఉంటాయని, వాటన్నిటినీ సంతోషంగా స్వీకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని, ఉగాది పండుగను బంధుమిత్రులతో సాంప్రదాయబద్ధంగా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు



మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

శ్రీ క్రోధి నామ సంవత్సర

ఉగాది శుభాకాంక్షలు

నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1

నోరూరించే స్వీట్స్...
అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్...
ఫ్రెష్‌గా లభించును

Shri vani Sweets®
Machilipatnam

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్

శ్రీ వాణి స్వీట్స్

ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.



నగర ప్రజలకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు

శ్రీ క్రోధి నామ సంవత్సర

ఉగాది శుభాకాంక్షలు





కనుమర్లపూడి సుబ్రమణి (సురేష్)
అధ్యక్షులు :
నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం

సోమిశెట్టి వెంకటేశ్వర్లు
ప్రధాన కార్యదర్శి :
నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం



నగర ప్రజలకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు

శ్రీ క్రోధి నామ సంవత్సర

ఉగాది శుభాకాంక్షలు



ఉడత్తు శ్రీనివాస నాంచారయ్య
(శ్రీనివాసరావు)
అధ్యక్షులు : ఉమ్మడి కృష్ణా జిల్లా టాక్స్ కన్సల్టెంట్స్ అసోసియేషన్
మచిలీపట్నం.



నగర ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు

శ్రీ క్రోధి నామ సంవత్సర

ఉగాది శుభాకాంక్షలు



మీ...

పేర్ల సీతారామారావు

అధ్యక్షులు :
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
అర్బన్ ఆర్యవైశ్య సంఘం.



శ్రీ శ్రీ అంకమ్మ తల్లి భక్తులకు

శ్రీ క్రోధి నామ సంవత్సర

ఉగాది శుభాకాంక్షలు







గౌరవ శాసన సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి గారు
ఒక బృహత్తర కార్యక్రమమైన శ్రీ అంకమ్మతల్లి ఆలయ నిర్మాణంలో మాకు
అవకాశం కల్పించినందుకు వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని
శాసన సభ్యులు శ్రీ మహీధర్ రెడ్డి గారికి శ్రీ అంకమ్మతల్లి భక్తులకు

ఉగాది శుభాకాంక్షలు

శ్రీ వైష్ణవి దుర్గ టెంపుల్ కన్‌స్ట్రక్షన్స్

శిల్పి : కే. శ్రీనివాస్, ఉమాశంకర్

రాజమండ్రి, సెల్ : 9492144304

# జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా మారం రోజా రాణి









**విజయవాడ, కలంకౌంటర్ :** విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలిగా మారం రోజా రాణి ప్రమాణ స్వీకారం చేసారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు, ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు, వేలాది మంది ఆర్యవైశ్యులు హర్ష ద్వనాలు నడుమ అంగరంగ వైభవం గా ప్రమాణ స్వీకారం జరిగింది. పలువురు ప్రముఖులు, మహిళా విభాగం రాష్ట్ర, జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపి గజమాల వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్బంగా రోజా రాణి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజని, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ కాలంలో ఆర్యవైశ్య మహిళలకు మేలు జరిగే కార్యక్రమాలు చేయడం, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. వాసవి అమ్మవారి జయంతి, ఆత్మర్పణ దినోత్సవం, మహిళా దినోత్సవం వంటి ప్రాముఖ్యత కలిగిన వేడుకలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. అన్ని రకాలుగా మహిళా మణులకు చైతన్యం పెంచే దిశగా ప్రణాళికా బద్దంగా అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరుకావడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

**ఉగాది పురస్కార గ్రహీత రవికుమార్ కు శుభాకాంక్షలు..**

జర్నలిజంలో విశేష సేవలందిస్తున్న కలంకౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ కు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు మారం రోజా రాణి శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక అభివృద్ధి కి కష్టపడుతూ క్రమశిక్షణ, నిజాయితీతో సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న రవికుమార్ కు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉగాది పురస్కారం అందజేయడం శుభ పరిణామం అన్నారు.














Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com